
# శ్రీకాళహస్తి దేవస్థానం విశిష్టతను దేశవ్యాప్తంగా చాటడం నా ప్రధాన కర్తవ్యం: జిల్లా కలెక్టర్

**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 13 (పెన్ పవర్ ప్రతినిధి)**
శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాముఖ్యతను దేశవ్యాప్తంగా చాటడం కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులను శ్రీకాళహస్తి స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకి ఆహ్వానించడం జరిగింది. ఈసారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి శ్రీకాళహస్తి వైభవాన్ని పెంచుతామని చెప్పినారు



పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## బద్వేలు రెవెన్యూ డివిజన్ పర్యటనలో భాగంగా.. బద్వేలు ఆర్డీవో కార్యాలయంలో

# సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 13.**
సమావేశంలో ప్రధానంగా బద్వేలు డివిజన్ పరిధిలో బెంగుళూరు- విజయవాడ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వివిధ ప్యాకేజీల్లో ఆయా మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ, అవార్డుల పంపిణీ, కోర్టులో పెండింగ్ పనులు తదితర అంశాలపై తహశీల్దార్లు, ఎన్. హెచ్. అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఎన్. హెచ్. నిర్మాణ పనులను, అందుకు సంబంధించి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితులకు త్వరితగతిన పరిహారం పంపిణీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని.. టార్గెట్ ను నిర్ణయించిన జిల్లా కలెక్టర్.

అనంతరం డివిజన్ పరిధిలో పెండింగ్ లోవున్న భూ సమస్యలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించినన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మొత్తం తొమ్మిది మండలంలో ఇప్పటి వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 3778 ఫిర్యాదులు అందగా.. 1131 ఫిర్యాదులకు పరిష్కారాలను చూపడం జరిగిందని.. రీ సర్వే గ్రామ సభల్లో కూడా ఇప్పటికీ చాలా ఫిర్యాధులకు పరిష్కారాలు అందలేదని.. ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్.


ప్రతి ఉదయం 9 గంటలకే ఫీల్డు విసిట్ వెళ్లాలని, సంబందిత రికార్డులను తమ వెంట తీసుకెళ్లి.. టార్గెట్ నిర్దేశించుకుని త్వరితగతిన పిటిషన్లను పరిష్కరించాలని... తహశీల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్.



అనంతరం రెవెన్యు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది వివరాలు, వారు నిర్వర్తించే విధుల వివరాలను, క్షేత్ర స్థాయిలో సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు.. బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు తదితరులు.

# మనలో అపూర్వ,నిక్షిప్త ,అపరిమితమైన సామర్థ్యం ఎలా వెలికి తీయాలి?



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడపఫిబ్రవరి 13:**ప్రతి మనిషిలోనూ అపార శక్తి దాగి ఉంటుంది. ఒక్క మరణం తప్ప మనిషికి అసాధ్యం అనేది లేదని ఎన్నో రంగాల్లో రుజువైంది. తమలో అనంత శక్తి దాగున్న విషయం చాలా మందికి తెలియదు.
ప్రాచీన కాలంలో మహర్షులు తమ అలౌకిక అనుభవ బలంతో మనిషి మనసు నిజస్వరూపాన్ని కనుగొన్నారు. నేడు దూరదర్శిని, సూక్ష్మదర్శిని, మరెంతో సాంకేతిక అభివృద్ధి ద్వారా అనేక విశ్వ రహస్యాలను శాస్త్రవేత్తలు ఛేదిస్తున్నారు.
భగవంతుడు ప్రతి మనిషినీ ప్రత్యేక నైపుణ్యాలతో సృష్టించాడు. రూపం, గాత్రం, చిత్రకళ, వాక్చాతుర్యం, రచన, క్రీడలు...
ఇలా ప్రతివారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఏ ప్రత్యేకతా లేని మనిషి అంటూ ఉండడు. వాటిని గుర్తించి మెరుగులు దిద్దుకునే ప్రయత్నం చేసేవారే ప్రత్యేక గుర్తింపు పొందుతారు.
తనను వేధిస్తున్న మరణ భయాన్ని ప్రత్యక్షంగా పిన్న వయసులోనే అనుభవించి, తానెవరో తెలుసుకున్నారు రమణ మహర్షి.
ప్రతి మనిషి 'నేను ఎవరు?' అనేది తెలుసుకోవాలని ప్రపంచానికి తెలియజెప్పారు.
సీతాన్వేషణలో సముద్రం దాటాల్సిన అవసరం వచ్చింది.
జాంబవంతుడు హనుమంతుడి అసలు శక్తిని ఆయనకు తెలియబరుస్తాడు. హనుమ తన విశ్వరూపం చూపి రామకార్యం సఫలం చేశాడు.
ప్రతిభ ఒక వంతు ఉంటే కృషి మూడు వంతులు ఉన్నప్పుడే లోపల దాగున్న ప్రత్యేకతలు వెలుగు చూస్తాయి. స్వీయ సామర్థ్యం గురించి మనకు తెలియకపోతే వెనకబడిపోతాం. అన్నీ ఉన్న అశక్తులుగా జీవితకాలమంతా మిగిలిపోతాం.
అన్ని అంగాలూ ఉండి సోమరితనంతో యాచన చేస్తూ జీవిస్తున్న ఎంతోమందికి నిక్ వుజిసిక్ ఎంతో ఆదర్శప్రాయుడు. ఆయన కాళ్లు చేతులు లేకుండా పూర్తి అంగవైకల్యంతో పుట్టాడు.
తల్లిదండ్రులు, స్నేహితులు, సమాజం ప్రోత్సాహాలతో ఎన్నో రంగాల్లో ప్రత్యేకంగా రాణించాడు.
మనిషిలో దాగి ఉండే ఆధ్యాత్మిక శక్తి అంతవరకు ఏ నావా ప్రయాణం చేయని సముద్రం వంటిది. ఎవరూ సంచరించని అంతరిక్షం వంటిది. కాబట్టి ఎవరి మార్గం వారిది.
భగవంతుడి అనుగ్రహం పొందడం కోసం అనేకమంది అనేక రకాలుగా ప్రయత్నించారు. శ్రవణ మార్గాన్ని పరీక్షిత్తు మహారాజు ఆచరించాడు. కీర్తన మార్గాన్ని వాల్మీకి, రామదాసులు ఎంచుకున్నారు. స్మరణ మార్గాన్ని ప్రహ్లాదుడు, తులసీదాస్ పాటించారు.
పాదసేవన మార్గాన్ని భరతుడు ఆచరించాడు. వందన మార్గాన్ని కృష్ణ పరమాత్మ బోధించాడు. దాస్య భక్తికి హనుమ అంకితమయ్యాడు.
సఖ్య భక్తిలో అర్జునుడు, సుగ్రీవుడు తరించారు. ఆత్మ నివేదన భక్తిని ద్రౌపది పాటించింది. అర్చన భక్తిని ప్రస్తుతం మానవులు ఆచరిస్తున్నారు.
తల్లిదండ్రులు పిల్లల్లోని ప్రత్యేకతలను గుర్తించి ప్రోత్సహించాలి. అభిరుచిని బట్ట ప్రోత్సహిస్తే వారిలో మరో బుద్ధుడు, వివేకానందుడు,
అబ్దుల్ కలాం వంటివారు సమాజానికి దిశానిర్దేశం చేసే ప్రత్యేక వ్యక్తులుగా ఉద్భవిస్తారు.

# మహిళలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి



**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 13.**ముగిసిన అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర మహాసభలు:
మహిళా సమితి రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభలలో మహిళలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలని , పురుషులతో పాటు సమానంగా మహిళలకు కూడా అగ్ర పీఠం వేయాలని అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి కోటపాటి సుబ్బమ్మ , పిఎస్ఆర్ఎస్ ప్రవల్లిక లు తెలిపారు



రాష్ట్ర మహాసభలు రెండో రోజు భాగంగా కడప నగరం ఓంశాంతి నగర్ లో ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పై అఖిల భారత అగ్రగామి మహిళా సమితి ముందు వుండి పోరటం కొనసాగిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైపల్యం చెందిందని, వెంటనే మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మహిళలు తగిన గుణపాఠం చెప్తారని వారు దుయ్యబట్టారు.
అగ్రగామి మహిళా సమితి నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక:
ఈ మహాసభలలో 9 మందితో కార్యదర్శి వర్గాన్ని
32 మందితో రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవటమైనది,
అధ్యక్షులు: కోటపాటి సుబ్బమ్మ( రాజంపేట)
ప్రధాన కార్యదర్శి: డాక్టర్ పి ఎస్ ఆర్ ఎస్ ప్రవళిక
ఉపాధ్యక్షులు: పి,మహాలక్ష్మి (అనంతపూర్)
ధనలక్ష్మి రెడ్డి ( నెల్లూరు)
కార్యదర్శులు : ఐ, సత్యవతిదేవి( విజయనగరం)
జక్కుల పుష్ప( రాజమండ్రి)
పద్మప్రియ ( కర్నూలు)
అరుణ కుమారి ( కడప)
లతోపాటు32 మందితో నూతన కమిటీ
ఏకగ్రీవంగా ఎన్నికైనది
తీర్మానములు :
1) కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలి
2) హెూప్స్ చట్టాన్ని, నిర్భయ చట్టాన్ని చట్టబద్ధంగా అమలు జరపాలి, మహిళా పోలీస్ స్టేషన్లను మహిళా పోలీసుల సంఖ్యను పెంచాలి
3) మహిళలకు ఇళ్ల స్థలాలు నిమిత్తం మూడు సెంట్లు భూమిని ఇవ్వాలి, గృహ నిర్మాణానికి సంబంధించి పది లక్షల రూపాయల సబ్సిడీతో కూడిన రుణాలను అందజేయాలి
4) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు వాగ్దానాలను వెంటనే అమలు జరపాలి
ఉచిత గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం, పేద తరగతికి ఉచిత కరెంటు పథకాలను వెంటనే అమలు జరపాలి
5) ఉపాధి హామీ చట్టంలో మహిళల ప్రాధాన్యత పెంచాలి
6) చట్టసభల్లోనూ విద్య వైద్య రంగాల్లోనూ
స్థానిక సంస్థల్లోనూ 50% రిజర్వేషన్ ప్రాతినిధ్యం అమలు జరపాలి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




రూపానంద రెడ్డి.
కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్.

**అన్నమయ్య జిల్లా పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 13.** ఈరోజు చిట్వేల్ మండలం లోని 2,26,741 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధ్యులకు అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,



రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు ప్రభుత్వ విప్,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్
బాధ్యుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అధించిన ముక్కా వరలక్ష్మి గారు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్
కష్టమంటే మేమున్నామంటూ ముందుకు సాగుతున్న ముక్కా వరలక్ష్మి



ఎమ్మెల్యే అరవ శ్రీధర్
చిట్వేల్ మండలం పొల్లోపల్లి పంచాయతీ పత్తిగుంట వారి పల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి వెంకట లక్ష్మమ్మ గారికి 81000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... సిఎంఆర్ఎఫ్ చెక్కను ఉప్పలపాటి వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి మరియు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరవ శ్రీధర్
చిట్వేల్ మండలం పొల్లోపల్లి పంచాయతీ పత్తిగుంట వారిపల్లి గ్రామానికి చెందిన శేఖర్ రాజు గారికి 95741 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం...సిఎంఆర్ఎఫ్ చెక్కను శేఖర్ రాజు కుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి గారు మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
చిట్వేల్ మండలం మాలేమాపురం పంచాయతీ. ఈడిగ పల్లి గ్రామానికి చెందిన పెడికల శంకరయ్య మరణించిన వారి కుటుంబ సభ్యులైన పిడికిల మాలతి గారికి 50000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం... సిఎంఆర్ఎఫ్ చెక్కను శంకరయ్య కుటుంబ సభ్యులకు అందజేసిన ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్
పేదలకు ఎప్పుడు అండగా మన అందరి కూటమి ప్రభుత్వం ఉంటుంది అని తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఈ కార్యక్రమం లో కుటమి నాయుకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరోజినీ నాయుడు జయంతి



**గుమ్మలక్ష్మీపురం 13 పెన్ పవర్:** మండలంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి. కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీవరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టి.శ్రీవరం మాట్లాడుతు స్వాతంత్ర్య పోరాటంలో ఆమె యొక్క పాత్రను గురించి విద్యార్థులకు వివరించారు. కవయిత్రిగా ఆమె రచనలు, సాహిత్యాల గొప్పతనాన్ని వర్ణించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామయ్య, ఐక్యూ ఏసీ మెంబర్ కల్పన, కృష్ణ తదితర ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు

# కాపీ మిరియాలు రైతులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలి.

సిపిఎం జిల్లా కమిటీ.



**అరకులోయ పెన్ పవర్ 13** :మిరియాల తోటలో గురువారం మిరియాలు సేకరిస్తూ ప్రమాదానికి గురైన గిరిజన రైతు లైకోన్ (26).అరకులోయ ఏరియా ఆసుపత్రికి చికిత్స పొందుతున్నారూ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు పరామర్శించి జరిగిన ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. కాపీ తోటలో అంతర పంట మిరియాలు సేకరించడానికి వెళ్లిన కొర్రా లైకొన్ నిచ్చెన జారిపోయి 17 అడుగుల చెట్టు నుండి కిందకి పడిపోవడంతో తీవ్ర దెబ్బలు తగిలాయినీ. తలకి బలమైన దెబ్బ తగలడంతో పరిస్థితి విషమంగా ఉందనీ. మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజిహెచ్ లో తరలించారన్నారు. మెరుగైన చికిత్స కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. తలకు ఆపరేషన్ చేయవలసి ఉంటుందని వైద్యులు చెప్పడంతో నిరుపేద కుటుంబం లైకోన్ తండ్రి గుండు ఆందోళన చెందుతున్నారన్నారు.

కొడుకు విగతజీవిలాగా మంచంలో పడి ఉండడాన్ని చూస్తూ తట్టుకోలేకపోతున్నారనీ ఆయన తెలిపారు. అలాగే అరకు హట్టగుడ గ్రామానికి చెందిన గొల్లూరి సావిత్రి ( 25) మిరియాలు సేకరించడానికి వెళ్లి చెట్టు నుండి కిందకి పడిపోయారనీ. వెన్నుపూసకు బలమైన దెబ్బ తగిలి అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ వారు తెలిపారు. మెరుగైన వైద్య లేక పెద్ద ఆసుపత్రిలో తరలించాలని వైద్యులు సూచిస్తున్నారనీ. తండ్రి లేని స్థానంలో తల్లితో కుటుంబ పోషణ కోసం అనేక కష్టాలు పడుతూ కాఫీ మిర్యాల తోటలను నమ్మి జీవిస్తున్నారనీ.వ్యవసాయం ద్వారా ఆదాయం లేక కాఫీ సిల్వర్ తోటలను నమ్మి జీవనం సాగిస్తున్న కుటుంబాలు జీవితాలు ఆందోళనకురంగా ఉంటున్నాయినీ. ఏజెన్సీలో ప్రమాదానికి గురి అవుతున్నారనీ.ప్రభుత్వం స్పందించి కాపీ, మిర్యాల తోటలకు ఇన్సూరెన్స్ కల్పించి ప్రమాదం జరిగినప్పుడు కుటుంబాలకు ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు.ు

# విధి నిర్వహణ లో చిత్తశుద్ధితో పనిచేయాలి ..





**కురుపాం /కొమరాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 13 :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలులో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కొమరాడ మండలం విక్రమ పురం గ్రామ సచివాలయంలో పథకాల అమలు , అభివృద్ధి పనుల పురోగతిపై సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరైన రహదారుల నిర్మాణం పనుల పురోగతిపై ఆరా తీశారు. 200 యూనిట్లు పైబడి విద్యుత్ వినియోగదారులను ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన పథకంపై అవగాహన కల్పించి గ్రామ పంచాయితీ కార్యదర్శి, సంక్షేమ సహాయకులు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో మంజూరైన సామూహిక మరుగుదొడ్ల నిర్వహణకు చర్యలు తీసుకుని వినియోగంలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్ ఎస్. ఎమ్ ఈ (చిన్న మధ్య తరహా పరిశ్రమలు ) సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద రక్షణ గోడల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గృహ నిర్మాణాల పనులపై వాకబు చేసి మార్చి లోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని గృహ నిర్మాణ అధికారులను స్పష్టం చేశారు.

# ప్రణాళికా విభాగం మరియు సాంకేతిక విభాగాల సమీక్ష






క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సిబ్బంది సహకారంతో నివృత్తి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఫిబ్రవరి 13 :** వి.ఎమ్.ఆర్డి.ఏ సమావేశమందిరంలో జరిగిన ప్రణాళికా విభాగం సమీక్షా సమావేశంలో బృహ త్తర ప్రణాళికా రహదారుల రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ లను సాధ్యమైనంత త్వరగా తయారు చేసి, వాటికి సంబంధించిన వివిధ అంశాలపై సందేహాలను క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సిబ్బంది సహకారంతో నివృత్తి చేసుకొని ఖరారు చేయా లని సూచించారు. ముందుగా సూచించ బడిన టైంలైన్స్ ప్రకారం ముందుకు సాగాలని, ఎటువం టి ఆలసత్వం వహించవలదని హెచ్చరించారు. తదుపరి నిర్వహించిన సాంకేతిక విభాగం సమీ క్షలో ఎం.ఎల్.సి.పి యు. హెచ్. 3హెచ్, హెలికాప్ట ర్ మ్యూజియం, చీమలాపల్లి మరియు ఎండాడ కన్వెన్షన్ సెంటర్ల పనులను సత్వరమే పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధంచేయాలని సిబ్బం దికి నిర్దేశించారు. ఈ సమావేశంలో ప్రధాన ఇం జనీర్ వి. వినయ్ కుమార్, పర్యవేక్షక ఇం జినీర్ భవానీశంకర్, ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్పా, కా ర్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యని ర్వహక ఇంజనీర్లు, ప్రణాళికా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ లో జరుగుతున్నా అభివృద్ధి పనులను పరిశీలానా...






ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం

**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి14** నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ మరియు బసవ తారక నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం కూటమి కుటుంబ సభ్యులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగాయని, ఇప్పుడు ఆ పనులు ప్రారంభం అయ్యాయని సంబంధించిన అధికారులు మరియు కాంట్రాక్టర్ ను కలిసి జరుగుతున్న పనులు పట్ల నాణ్యతలో రాజీ పాడవొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వాట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జాన్ రమేష్, మాటూరి రాము, శ్రీరాములు,గోకాడ భాస్కర్,రామకృష్ణ ,కృష్ణ, రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు,కూటమి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష మార్చి 2వ తేదీకి వాయిదా

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 13:** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఈనెల అనగా ఫిబ్రవరి 25న నిర్వహించబోయే ప్రవేశ పరీక్ష (ఎంట్రన్స్ టెస్ట్) వాయిదా వేస్తున్నట్లు చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2025 విద్యా సంవత్సరంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో 6వ తరగతిలో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈనెల ఫిబ్రవరి 25న నిర్వహించదలచినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ గురుకులం ఉత్తర్వుల మేరకు మార్చి 2వ తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు. ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఇతర వివరాలు సందేహాల నివృత్తి కోసం ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించాలని సూచించారు.

# ఉపాధి పనుల టార్గెట్ పూర్తి చేయని సిబ్బంది పై చర్యలు తప్పవు.

విఆర్పిలు, టీఏ లకు ఏపిడి అదేశాలు.

**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 13:** ప్రభుత్వం కల్పిస్తున్న జాతీయ ఉపాధి హామీ పనుల నిర్మాణంలో పంచాయితీలకు కేటాయించిన టార్గెట్ సకాలంలో పూర్తి చేయని విఆర్పి, పీల్డ్ అసిస్టెంట్లు, టీ ఏ లపై తగిన క్రమశిక్షణ చర్యలు తప్పవని ఏపిడి ఎల్. సీతయ్య హెచ్చరించారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ బడుగు రమేష్ బాబు అధ్యక్షతన మండలంలో చేపడుతున్న ఉపాధి పనులపై పీల్డ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పంచాయితీ ల్లో జరిపే నీటి గుంతల నిర్మాణాలు, భూమి సాధును చేసే పనులతోపాటు టార్గెట్ పూర్తి చేయాలని లేని వి ఆర్ పి లపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఏపిడి సీతయ్య అన్నారు. ప్రతి ఒక్కరికీ వంద రోజుల పనిదినాలు పూర్తి చేసి విధిగా రోజు 300 వేతనం పడేలా పనులు చేయించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏ గ్రామాల్లో పని లేదనే ప్రశ్న రాకూడదన్నారు. ప్రజల నుంచి ఎటువంటి పిర్యాదులు వచ్చినా సంబధిత పిల్డ్ సిబ్బంది మరియు వి ఆర్ పిలపై చర్యలు తీసుకోవటం తప్పదని ఏపి డి అన్నారు.ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం కల్పించే ఉపాధి పనులు వ్యవసాయ రైతులకు అనుసంధానంగా ఉండేలా చూడాలని ఫీల్డ్అసిస్టెంట్లు, విఆర్పి లకు సూచించారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నిర్మించే నీటి గుంతల పనులు వేగవంతం చేయించాలని అన్నారు. ప్రయోజనం కలిగే పనులను కల్పించే విధంగా ఉపాధి కూలీలకు వంద రోజులు పనులు అందించాలి తెలిపారు. ఏపిఓ అప్పలరాజు మాట్లాడుతూ... గ్రామాల్లో ఎంపిక చేసిన పనులను వేగవంతం చేయుటకు వి ఆర్ పి లు శ్రద్ద తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామాల్లో జరిగే పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వి ఆర్ పి లు సకాలంలో హాజరు కాకపోతే అబ్సెంట్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో అన్నీ ప్రాంతాల్లో వి ఆర్ పి లు, టెక్నికల్ అసిస్టెంట్స్, పీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.




# గంధం దంపతులు లేని లోటు మన్య ప్రాంతంలో సిపిఐకి తీర్చలేనిది.

సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి.



**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 13:-** ఈ నెల 5తేదిన హఠాన్మరణం చెందిన భారత కమ్యూనిటీ పార్టీ సీనియర్ నేత దివంగత గంధం నర్సింగరావు సతీమణి స్వర్గీయ గంధం జయలక్ష్మి మరణమనేది ప్రతి ఒక్కరికి సహజమని మనో నిబ్బరంగా ఉండడమే ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుని ముందుకు సాగాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల లతో కలిసి చింతపల్లి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదు దశాబ్దాలుగా దివంగత గంధం నర్సింగరావు, జయలక్ష్మి దంపతులు ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని అటువంటి గంధం నర్సింగరావు, జయలక్ష్మి దంపతులు నేడు మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. వారు లేని లోటు ఈ ప్రాంతంలో పార్టీకి తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులంతా మనో నిబ్బరంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షేక్ రెహమాన్ (బుజ్జి), గంజారి రమణ, గంధం కుటుంబ సభ్యులు రవికుమార్, క్రాంతి కుమార్ వారి సతీమణులు, పిల్లలు ఉన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 13, పెన్ పవర్ :** మండల కేంద్రంలోని ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో రవాణాశాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

ట్రాక్టర్లు, జీపులు,ఆటోల యజమానులకు,డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఎల్విన్ పేట సిఐ హరి మాట్లాడుతూ వాహనదారులు అమ్మాయిలు, విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. సెల్ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం అన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిడ్డిక శివప్రసాద్ ఉన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు బూడిదే సుమన్ కి ప్రథమ వర్ధంతి.



**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 13.** అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘం( జి ఎస్ యూ) జిల్లా నాయకుడిగా ఎదిగి,విద్యార్థుల సమస్యల సాధనకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు బూడిదే.సుమన్ గతేడాది ఫిబ్రవరి 16 న మరణించారు.సుమన్ మరణం నేటితరం విద్యార్థి ఉద్యమాలకు తీరని లోటు. విద్యార్థి లోకానికి సుమన్ చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఈ నెల 16 ఆదివారం నాడు పాడేరు లోని గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు) భవనం వద్ద ప్రథమ వర్ధంతిని గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు) నిర్వహిస్తుంది. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు,శ్రేయోభిలాషులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరుతున్నారు.

